

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 3 ఫిబ్రవరి 2025 4 పేజీలు




# "భూ భారతి" తో భూ సమస్యలకు పరిష్కారం...!!!



- రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన కొత్త పథకం
- ధరణి పోర్టల్‌లోని లోపాలకు పరిష్కారం
- భూమికి సంబంధించిన వివాదాల నివారణ
- భూ రికార్డుల ఆధునికీకరణ...

2లో




**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం యొక్క నూతన భూమి రికార్డుల పథకం... రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన కొత్త పథకం భూభారతి. ఇది భూమి రికార్డులను ఆధునికీకరించి, భూమికి సంబంధించిన వివాదాలను తగ్గించడం, భూమికి సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.భూ భారతి" తో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం తెలుపుతుంది. భూభారతి ముఖ్య ఉద్దేశం గతంలో ఉన్న ధరణి పోర్టల్‌లో అనేక లోపాలు ఉన్నాయని గుర్తించిన ప్రభుత్వం, వాటిని సరిచేయడానికి భూభారతిని ప్రవేశపెట్టింది. భూమికి సంబంధించిన వివాదాలు రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. భూభారతి ద్వారా ఈ వివాదాలను తగ్గించడం లక్ష్యం దిశగా అడుగులు వేస్తుంది.భూమికి సంబంధించిన సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చేయడం... పాత పద్ధతుల్లో ఉన్న భూమి రికార్డులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నవీకరించడం చేస్తుంది.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పై కాంగ్రెస్ నాయకులు మతిలేని మాటలు మాట్లాడుతున్నారు

**- నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పైన నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు 2047 నాటికీ వికసిత్ భారత్ కల సాకారానికి ముందడుగే ఈ బడ్జెట్ అన్నారు, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్ములన కోసం, పేద, మధ్యత౼రగతి వర్గాల ప్రజల సంక్షేమమే ద్యేయంగా,అన్ని రాష్ట్రాల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా బడ్జెట్ ను రూపొందించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మధ్యతరగతి ఉద్యోగులకు వ్యక్తిగత పన్ను చెల్లింపులో 12.75 లక్షల వరకు మినహాయింపు ఇవ్వడం హర్షించదగ్గ విషయం. సూక్ష్మ, చిన్న తరహా, పరిశ్రమల ధ్వరా మహిళ సాధికారాతకు ప్రస్తుతంకోటికి పైగా %మీవీజు% ల ధ్వరా 7.5 కోట్ల మందికి పైగ ఉపాధి పొందుతున్నారు, వచ్చే ఐదు ఏళ్లలో 1.5 లక్షల కోట్లకు పైగ రుణ సహాయం అందనుంది. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల పరిమితి ఐదు కోట్ల నుండి పది కోట్లకు పెంచడం జరిగింద న్నారు, స్టార్టప్ లకు పది కోట్ల నుండి ఇరవై కోట్లకు పరిమితి పెంచడం జరిగిందన్నారు.కే ంద్ర ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డుల ధ్వరా తక్కువ వడ్డీకె ఇచ్చే రుణ సదుపాయం 3 లక్షల నుండి 5 లక్షల వరకు పెంచడం జరిగిందని దీని ధ్వరా 7.7 కోట్ల రైతులకు లబ్ది చేకూరానున్నట్లు తెలిపారు.పత్తి ఉత్పత్తిని పెంచడానికి ప్రత్యేక మిషన్ ఏర్పాటుతో పాటు చిరు ధాన్యల స్వయం (మిగతా 2లో)

## 11వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళల సాఫ్ట్ బాల్ పోటీలను ప్రారంభించిన ఆర్మూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ

**సూర్య నిజామాబాద్ రూరర్**



ఈనెల 2 నుండి 3 వరకు మినీ స్టేడియం మరియు జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ ఆర్మూర్ క్రీడా మైదానంలో 11వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళల సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా ఆర్మూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనా రాయణ విచ్చేసి క్రీడలను ప్రారంభించి క్రీడాకారులని ఉద్దేశించి మాట్లాడుతూ యువత క్రీడల్లో తప్పనిసరి పాల్గొనాలి. క్రీడల్లో పాల్గొనడం వలన సామాజిక అభివృద్ధితోపాటు మంచి నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి, మంచి నిర్ణయాలు తీసుకొని జీవితంలో అనుకున్నది సాధించడానికి (మిగతా 2లో)

## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ పర్యటన

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్రావు పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి ఫిబ్రవరి మూడో తారీకు సోమవారం రోజున స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు స్థానిక సదాశివ నగర్ మండలంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి గారి ప్రాణప్రతిష్టన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అనంతరం మండలంలోని బూర్గుల్ గ్రామంలో 18వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. రంధారి మండలం గాంధారి మండలంలోని ఎస్టీ సెల్ అధ్యక్షులు గారి అన్న కొడుకు వివాహం విందుకు హాజరవుతారు. అనంతరం రామాలయం గుడి వార్షికోత్సవ సభలో పాల్గొంటారు గ్రామాల ప్రజలు మండలాల ప్రజలు తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కొత్త లేబర్ కోడ్స్ పేరుతో

# కేంద్ర ప్రభుత్వం ఫార్మా రంగాన్ని కాలరాస్తుంది

### - జిల్లా ఫార్మ రంగం నూతన కార్యవర్గ ఎన్నిక

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**




తెలంగాణా మెడికల్ & సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (TMSRU) సర్వ సభ్య సమావేశం ఆదివారం రోజున కామారెడ్డిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శి గుండా శ్రీనివాస్ హాజరు అయి మాట్లాడుతూ మెడికల్ & సేల్స్ రిప్రజెంటేటివ్స్ కొరకు ఏర్పాటు చేయబడిన 1976 సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ చట్టాన్ని పరిరక్షించాలని, ఫారం Aలో ఫార్మా యాజమాన్యాలు నియామక పత్రాలు ఇవ్వాలని, మెడికల్ & సేల్స్ రిప్రజెంటేటివ్స్‌కి చట్టభద్ధమైన పని విధానాలు రూపొందించాలని,కార్మిక చట్టాలను కాలరాస్తున్న ఫార్మా యాజమాన్యలను శిక్షించాలని కోరారు. కొత్త లేబర్ కోడ్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని, అలాగే అడ్డగోలుగా పెరుగుతున్న మందుల ధరలను తగ్గించాలని అలాగే మందులు మందుల పరికరాలపై GST ని పూర్తిగా ఎత్తివేయాలని, ఆన్లైన్లో మందుల అమ్మకాలని నిషేదించాలని, ఫార్మా రంగంలో అవినీతి ని అరికట్టడానికి UCPMP కోడ్‌ని సమర్ధవంతంగా అమలు చేయాలనీ, ప్రభుత్వ రంగ ఫార్మా వాక్సిన్ కంపెనీలను పునరిద్దరించాలని కోరారు.తరువాత సమావేశంలో సభకి హాజరైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ రామోజు రవీంద్రా చారీ, గోన్ల ప్రేమ్ కుమార్ ఉపాధ్యక్షులుగా D మహేందర్ రెడ్డి, MA షకీల్ పాషా సహాయ కార్యదర్శులు గా B.N. సంతోష్, S రాజేష్, కోశాధికారిగా M జన్ రాజ్ మరియు మిగతా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.ఈ సమావేశానికి CITU నాయకులు చంద్రశేఖర్ హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం చిన్న చూపు

### - జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలో వున్న బీజేపీ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధికంగా నిధులు కేటాయించిందన్నారు. రాష్ట్రానికి ఎలాంటి పరిశ్రమలు, ప్రత్యేక నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు, పేదలకు, మేలు చేసే విధంగా లేదన్నారు బిహార్, ఏపీ వంటి రాష్ట్రాలకు భారీగా నిధులు కేటాయించిన కేంద్రం తెలంగాణను విస్మరించిదన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కలసి విన్నవించిన నిధులివ్వకుండా నిర్లక్ష్యం చూపిందన్నారు.తెలంగాణ రైతులను ఆర్ధికంగా బలోపేతం చేయాల్సిన బడ్జెట్‌పై కేంద్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిందని రైతులను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు.

## పెద్ద చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

**సూర్య మాక్లూర్**



ఓ మహిళ చిక్లీ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది.ఈ ఘటన మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మాక్లూర్ మండలం చిక్లీ గ్రామానికీ చెందిన దండ్ల వెంకట్ భార్య దండ్ల లలిత (30) కుటుంబ కలహాలతో శనివారం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతదేహం నీటిపై తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని నీటి నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమ్మిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో
## గండి మాసానిపేట్‌లో ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధి లోని గండి మాసానిపేట్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంను కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ ఆలయ 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గౌడ సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. కలశ ప్రతిష్ట, వాస్తు, పూజలు చేశారు,వేద పండితులతో యజ్ఞం నిర్వహించారు. అనంతరం జమదగ్ని రేణుక ఎల్లమ్మ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయంలో కల్యాణ నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు తావు లేకుండా, అన్న ప్రసాదం అందజేశారు. వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయాన్ని పూలు విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఉత్సవంలో గండి మాసం పెట్టు గ్రామస్తులు మరియు గౌడ సంఘం కులస్తులు పాల్గొన్నారు.

## బాసరకి పాదయాత్రగా తరలి వెళ్లిన సరస్వతి మాత భక్తులు

**సూర్య, బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో ఆదివారం రోజు ఉదయం స్థానిక హనుమాన్ మందిరం నుండి బాసర సరస్వతి అమ్మవారికి పాదయాత్రగా పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్లారు. వసంత పంచమిని పురస్కరించుకొని స్థానిక హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేసి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ప్రతి సంవత్సరం బాసరకి బీర్కూరు మండలం నుండి పెద్ద ఎత్తున పాదయాత్రగా తరలి వెళ్తామని గురు స్వాములు లింగం మరియు సుధాకర్ యాదవ్ తెలిపారు. తరలి వెళ్ళిన వారిలో సంతోష్ గుప్తా, కొర్రీ శివ కుమార్, డాక్టర్ బాలకృష్ణ, కురుమ భూమయ్య తదితరులు వెళ్లారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన 1978-79 సంవత్సరపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అందరూ ఒకచోట కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళిని పూర్వ విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గౌరీ శంకర్, పూర్వ విద్యార్థులున్నారు.

## సౌర విద్యుత్ ప్లాంట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య-మోపాల్**



వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో రైతులు ఆర్థింకంగా ఎదిగేందుకు సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు రైతులు ముందుకు రావాలని, రైతులు దరఖాస్తు చేసుకోవాలని, విద్యుత్ శాఖ జిల్లా ఏస్ ఈ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 500కిలో వాట్స్ నుండి 2 మేఘా వాట్స్ సోలార్ ప్లాంట్ కు వరకు ఏర్పాటు చేసు కోవచ్చని తెలిపారు. 3.5 ఎకరాల నుండి 4 ఎకరాల భూమి అవసరం ఉంటున్నదని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిబ్రవరి 22 తేది వరకు రెడ్ కో కార్యాలయం లో దరకా స్తులు అందచేయాలనీ తెలిపారు. మిగలిన వివరాలకు www.tgredco.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవచ్చని సూసించారు. టిజీరెడ్‌కోడీజి ఎం.చెర వాణి నెంబర్ 6304903933 జీ.ఎం.నెంబర్ 900550974.నెంబర్లో సంప్రదించి తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

## అబాకస్‌లో బహుమతి సాధించిన సన్ వే పాఠశాల విద్యార్థి

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని సన్ వే పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించిదని పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్ తెలిపారు. విశ్వం ఎడ్యుకేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ రాష్ట్రస్థాయిలో సీనియర్ లెవెల్ కేటగిరీలో శరణ్య రెండవ బహుమతి సాధించడంతో పాటు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని తెలిపారు. విద్యార్థినిని పలువురు గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ పరమేశ్వర్, ఉపాధ్యాయులు రాము పాల్గొన్నారు.

## నేడు సేవలాల్, జగదాంబ మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొననున్న ఎమ్మెల్యే

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని రాంపల్లి గ్రామంలో నేడు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ శ్రీ జగదాంబ మాత,సేవలాల్ మహారాజ్ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో సాయంత్రం నాలుగు గంటలకు పాల్గొంటారని టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫియొద్దిన్ తెలిపారు.కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు విగ్రహ ప్రతిష్టక మహోత్సవానికి హాజరుకావాలని పేర్కొన్నారు. అనంతరం ఐదు గంటలకు ఎల్లారెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేతో లింగంపేట్ మండల కాంగ్రెస్ నాయకులకు సమావేశం ఉంటుందన్నారు.

## సేవాలాల్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు పెద్ద తండాలో ఆదివారం శ్రీ జగదాంబ సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నల్లమడుగు పెద్ద తండాలు తాండవాసులు సేవలాల్,జగదాంబ మాత మందిరం నిర్మించారు.నూతన మందిరంలో విగ్రహ ప్రతిష్టలు చేయడానికి గత మూడు రోజులుగా తండాలో గణపతి పూజ,పుణ్యవహచనం, అవివాహిత దేవత హెూమాలు,పుష్ప దివాస హెూమాలు,యంత్ర స్థాపన, కుంబాభిషేకం తో ప్రత్యేక హెూమాలు చేశారు.ఇట్టి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరై పూజలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.మందిర నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన మాజీ ఎమ్మెల్యేకు తాండవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్,తాండ పెద్దలు, మండలంలోని వివిధ తండా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోనిరాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు నిన్న రాష్ట్రస్థాయిలో ఇంగ్లీష్ సబ్జెక్టు సంబంధించి జరిగిన ఎలక్యూషన్ పోటీలో ఆకుల సంజన మొదటి స్థానంలో నిలువగా ఇంగ్లీష్ ఒలంపియాలో ఆరే సంజన ద్వితీయ స్థానంలో గెలుపొందారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివ నగర్ కు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకవచ్చారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు విద్యార్థులను, విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ టీచర్ భాగ్యలక్ష్మి మేడంను ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ ఎమ్మార్పీఎస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య- నవీపేట్**



ఈ నెల 7న మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యం లో ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డబ్బులు, వేల గొంతులు, మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేయాలని ఆదివారం మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా గత 30 ఏళ్లుగా రాజీ లేని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు ఈనెల 7న జరిగే లక్ష డబ్బులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి బందెల చిరంజీవి మాదిగ, వెలుమల జీవన్ మాదిగ, కొప్పిరిగా కిషన్ మాదిగ, పెరికే రాములు మాదిగ, మోచి సంగం మండల అధ్యక్షులు రవి, గంగాధర్ మాదిగ,అశోక్ మాదిగ, దినేష్ కుమార్, అరే శంకర్, వెంకట్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రయాణికురాలికి డాక్టర్ ప్రతిమ రాజ్ అత్యవసర వైద్యం అందజేత

## - హార్ట్ స్ట్రోక్ బాధితురాలు అనురాధకు సీపీఆర్ అత్యవసర వైద్యం అందజేత
## - ఒకరి ప్రాణాలు కాపాడిన వైనం పలువురి ప్రశంసలు
## - ఆకాశంలో నిజామాబాద్ డాక్టర్ ప్రతిమ రాజ్ ప్రతిభ



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈ సృష్టిలో ప్రాణాలు పోసేది తల్లితండ్రులు అయితే, ప్రాణాలు కాపాడేది వైద్యులు. అందుకే మన పూర్వీకులు గ్రంథాల్లో వైద్యో నారాయణో హరి అన్నారు. అలాంటి పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగుతూ, కాసుల సంపాదనలో కొందరు వైద్యులు వృత్తికే కళంకం తెస్తున్నారు. మరోవైపు కొందరు వైద్యులు తమ అత్యవసర వైద్య సేవలతో వృత్తి గౌరవాన్ని పెంచుతున్నారు. ఇలా వైద్య వృత్తి గౌరవాన్ని పెంచుతున్న వారిలో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్, ప్రముఖ డాక్టర్ ప్రతిమ రాజ్ ముందుంటారు. ఆమె ఎక్కడున్నా వైద్య వృత్తికే వన్నె తెస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. దీనికి మూడు రోజుల కిందట మధ్యాహ్నం మూడున్నర గంటలకు విజయవాడ నుంచి హైదరాబాద్ వెళుతున్న ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానంలో జరిగిన ఓ సంఘటనే ప్రత్యక్ష నిదర్శనం. వివరాల్లోకి వెళ్తే..... మూడు రోజుల కిందట అనురాధ అనే ప్రయాణికురాలు విజయవాడ నుంచి తన స్వస్థలం అయిన హైదరాబాద్ వెళుతుంది. ప్రయాణంలో ఆమెకు గుండె పోటు వచ్చింది. దీంతో విమాన సిబ్బంది అత్యవసర వైద్యానికి అనౌన్స్ మెంట్ చేశారు. విమానంలో ఎవరైనా వైద్యులు ఉంటే, వెంటనే వచ్చి అత్యవసర వైద్య చికిత్స అందించాలని కోరారు. స్పందించిన డాక్టర్ ప్రతిమ రాజ్ అత్యవసర వైద్యం చేయడానికి ముందుకు వచ్చారు. యుద్ధ ప్రతిపాదికన సీపీఆర్ చేశారు. విమాన సిబ్బంది అందించిన మెడికల్ ఎమర్జెన్సీ కిట్, ఆక్సిజన్ పరికరాలతోపాటు తన దగ్గర ఉన్న మెడికల్ కిట్లతో వైద్యం అందించారు. అత్యవసర వైద్యానికి రోగి అనురాధ స్పందించి వెంటనే కోలుకున్నారు. శ్వాస ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందారు. తిరిగి యథా స్థితికి వచ్చారు. దీంతో రోగి బంధువులు, ప్రయాణికులు, విమాన పైలట్, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. అంతా సంతోషంతో చప్పట్లు కొట్టారు. విమానంలో ఇతర డాక్టర్లు ఉన్నప్పటికినీ, సకాలంలో స్పందించి అత్యవసర వైద్యం అందించిన డాక్టర్ ప్రతిమ రాజ్ కు రోగి అనురాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. తన ప్రాణాలు కాపాడిన డాక్టర్ ప్రతిమ రాజ్ కు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొంది. విమాన పైలెట్, సిబ్బంది, ప్రయాణికులు డాక్టర్ ప్రతిమ రాజ్ ను అభినందించి, ప్రశంసల జల్లు కురిపించారు. జీవితాంతం గుర్తుండిపోయేలా ఆమెతో ఫోటోలు దిగారు. వైద్య వృత్తికే వన్నె తెచ్చిన ప్రతిమ రాజ్ లాంటి వైద్యులు అరుదుగా ఉంటారని, ఆమెకు భగవంతుడు ఆయు ఆరోగ్యాలు ప్రసాదించి, వైద్య సేవలు అందించేలా చూడాలని దేవుణ్ణి కోరుకున్నారు. దీంతో గగనతలంలో సైతం నిజామాబాద్ ఖ్యాతి ఎగిరినట్టయింది.

# వైభవంగా శుక్రవారందేవి రథోత్సవం

**సూర్య మోర్తాడ్**



కోరుకున్న కోరికలు తీర్చే అమ్మవారు, ప్రతి శుక్రవారం భక్తుల చేత పూజలు అందుకునే దేవిమాత ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మోర్తాడ్, కమ్మర్ పల్లి, భీంగల్, ఏర్గట్ల మండలాల ప్రజల ఆరాధ్య దేవతగా బషీరాబాద్, వడ్యాట్, శివార్లలో కొలువైన శుక్రవారం దేవిగా ప్రఖ్యాతిగాంచిన జగదాం బ మాత ఉత్సవాలు ప్రతియేటా వసంత పంచమి రోజున నిర్వహించడం అనాదిగా సాంప్రదాయంగా వస్తోంది. ఇందులో భాగంగానే గడిచిన మూడు రోజులుగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న మర్రి చెట్టు కింద కొలువైన జగదాంబ దేవి శుక్రవారం దేవిగా ప్రతిష్టగాంచింది. ప్రతి శుక్రవారం వందల సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అత్యంత వైభవంగా జరిగిన రథోత్సవంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వేకువజామునే అమ్మవారికి విశేష అభిషేకం అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటికే అక్కడికి భారీగా చేరుకున్న భక్తులు క్యూ లైన్ లో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక హోమాది కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం పూలతో అందంగా అలంకరించిన రథంపై అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగించారు. విశేష పూజలు చేసిన అనంతరం భక్తుల భక్తి పారవశ్య నినాదాల మధ్య రథోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ ఉత్సవాలలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి, కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నరసయ్య, మాజీ చైర్మన్ సుంకేట్ రవి తో పాటు ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మార్కండేయ మందిరంలో భజన కార్యక్రమాలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి మార్కండేయ మందిరంలో శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు హనుమాన్ భజన మండలి సభ్యులు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భజన మండలి సలహాదారు తక్కల్ల నర్సారెడ్డి మాట్లాడుతూ మార్కండేయ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భజన కార్యక్రమం చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మార్కండేయుని దయతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భజన మండలి అధ్యక్షుడు కందడి బాల్ రెడ్డి, పైల్ల శ్రీనివాస్ రెడ్డి, బత్తిని రాజేందర్, భజన మండలి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన విస్లావత్ బన్నీ..ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబీఎస్ రక్తనిధి కేంద్రంలో గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి విస్లావత్ బన్నీ రక్తదానం చేయడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరాలలో ఆఫ్రికా ఖండంలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి భారత దేశ కీర్తి ప్రతిష్టతలను ప్రపంచానికి తెలియజేసి గర్వకారంగా నిలిచిన విస్లావత్ బన్నీ ఈ రోజు రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని,ఎవరెస్టు శిఖరం ఎక్కాలనే ఆకాంక్ష నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్య క్షులు జమీల్ హైమద్,నిర్వాహకులు జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

# హైదరాబాదులో జరిగే మహా గర్జనను విజయవంతం చేయండి

## - రాష్ట్ర ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు ఆర్ భాగయ్య

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

చలో హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణ సాధనకై వేయి గొంతులు లక్ష డప్పులు కదలి రావాలని మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగయ్య కామారెడ్డి జిల్లా తాడ్వాయి గ్రామంలో డప్పులతో నినాదాలు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ఈనెల ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదుకు ఇంటికొకరు తరలిరావాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగయ్య మాట్లాడారు ఈనెల 7 వ తేదీన వేయి గొంతులు లక్ష డప్పులతో హైదరాబాద్లో జరిగే మహా గర్జనను విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ మాదిగ వారిని కలిసి ఎస్సీ వర్గీకరణకు అందరం సహకరిస్తేనే ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలవుతుందని చెప్పగానే హైదరాబాద్కు తాడ్వాయి గ్రామ మాదిగలు మూడు బస్సులలో వస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎస్సీ మాదిగలు రావాలని ఊరు ఊరు చెప్పి అందర్నీ ఐక్యమత్యం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# డెంగ్యూ క్యాన్సర్ నివారణ రోగాలపై అమెరికా శాస్త్రవేత్తలతో సమావేశం పాల్గొన్న డాక్టర్ పైడి ఎల్లారెడ్డి

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



తెలంగాణ ప్రజలు రోగాల బారిన పడకుండా అలాగే ప్రస్తుతం డెంగ్యూ మరియు క్యాన్సర్ తో పోరాడుతున్న రోగిలని ఎలా వాటి నుంచి దూరం చేయడం మరియు తెలంగాణలో కూడా అమెరికాలో ఏ విధంగా అయితే వైద్యం అందిస్తున్నారు. ఇక్కడ కూడా అలాంటి వైద్యం అందించాలని అనే అంశాలపై ఈ యొక్క చర్చ జరపడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డా౹౹ పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను రోగాల నుండి బయట పడాలని ఉద్దేశంతో ఈ యొక్క చర్చలు జరపడం జరిగింది. అలాగే అమెరికాలో అక్కడ ప్రజలకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారు. భారత దేశంలో ఉన్నటువంటి ప్రజలకు కూడా అలాగే వైద్యం అందించాలని వారు కోరడం జరిగింది. అమెరికా శాస్త్రవేత్తలు స్పందిస్తూ మీ కోరిక మేరకు ఇక్కడ కూడా మంచి వైద్యం అందిస్తామని వారు తెలియజేశారు. ఈ యొక్క చర్చల అనంతరం వారికి శాలువతో సత్కరించడం జరిగింది.

# సొసైటీ అధ్యక్షుడి కూతురు వివాహానికి భారీ సంఖ్యలో నేతల హాజరు.

**సూర్య , నాగిరెడ్డిపేట్**



మేడ్చల్ జిల్లా కొంపల్లిలో ఆది వారం నాడు జరిగిన నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ కిచ్చన్నపేట సొసైటీ అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి కూతురు సాత్విక వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవానికి ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులు , ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆకిడి గంగారెడ్డి కూతురు సాత్విక వివాహం మేడ్చల్ జిల్లా కొంపల్లి లోని హైందవ నిమంత్రన్ ఫంక్షన్ హాల్ లో వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్, నాగిరెడ్డిపేట మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి తో పాటు వివిధ పార్టీల రాజకీయ ప్రముఖ నాయకులు, మండల ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# సోమవారం నిజామాబాదు జైలుకు రానున్న జైళ్ళ శాఖ. డి. జి. సౌమ్య మిశ్రా.

**సూర్య - మోపాల్**



నిజామాబాదు జిల్లా కేంద్ర కారాగారం కు జైళ్ళ శాఖ డైరెక్టర్ జెనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా జిల్లా జైలుకు సోమవారం వివింగ్ యూనిట్ ప్రారంబానికి డి. జి. వస్తున్నట్లు తెలిసింది. వివింగ్ యూనిట్ ప్రారంభ వేడుకలో జైళ్ళ శాఖ వరంగల్ రేంజ్ డి ఐ జి. సంపత్ తో పాటు నిజామాబాదు ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ ఇతర అధికారులు పాల్గొనున్నారు.

# గుడి అభివృద్ధి కోసం 50 వేల విరాళం అందించిన శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి.

**సూర్య నాగిరెడ్డి పేట్**



మండలంలోని బెజ్జం చెరువు తండ గ్రామంలో నూతనంగా సేవాలాల్ మహారాజ్ భవాని మాత గుడి ప్రారంభోత్సవంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి. గుడి అభివృద్ధి కోసం 50వేల విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలం బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు గణేష్, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేయి గొంతులు... పోస్టర్ల ఆవిష్కరణ.....

**సూర్య బోధన్**



ఈనెల 7వ తేదీన హైదరాబాద్లో భారీ ఎత్తున నిర్వహిస్తున్న లక్ష డప్పులు - వేయి గొంతుకల కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆదివారం సాలూర మండల కేంద్రంలోని దండోరా సంఘంలో ఎమ్మార్పీ ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాలూర మండల అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకై తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానం పట్ల నిరసిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహిస్తున్న లక్ష డప్పులు - వేయి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది మందితో తలపెడుతున్న భారీ సాంస్కృతిక ఉద్యమాన్ని ప్రతి ఇంటి నుంచి మాదిగలు డప్పులతో తరలివచ్చి ప్రపంచానికి మన ఆవేదన చాటి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు లింబూరి లక్ష్మణ్, గ్రామ అధ్యక్షులు సుభాష్, కార్యదర్శి రవి, చంటి,రాజు, మొండూరి లక్ష్మయ్య, లింబయ్య, సాయిలు, మహిళలు పాల్గొన్నారు.